



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 22-09-2023 సంపుటి : 06 సంచిక : 23 పేజీలు : 8 వెల : రూ 3-00

# సీఐడీ కస్టడీ పిటిషన్ పై వాయిదా..!




విజయవాడ( : ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు సీఐడీ కస్టడీ పిటిషన్‌పై తీర్పును విజయవాడ ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. శుక్రవారం ఉదయం 10.30గంటలకు నిర్ణయం వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు.చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్న దృష్ట్యా తీర్పు వాయిదా వేసినట్టు సమాచారం. శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే తీర్పు వాయిదా వేస్తామని, క్వాష్ పిటిషన్ లిస్ట్ కాకపోతే తీర్పు వెలువరిస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. అమరావతి రింగ్‌రోడ్డు, ఫైబర్ నెట్ కేసుల్లో సీఐడీ వేసిన పీటీ వారెంట్లపై శుక్రవారం విచారణ చేపడతామని ఏసీబీ కోర్టు తెలిపింది.ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో నమోదు చేసిన కేసులో తెదేపా అధినేత చంద్రబా బును విచారించేందుకు 'పోలీసు కస్టడీ'కి ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన తరఫున సీనియర్ న్యాయవాదులు బుధవారం వాదించారు. అయిదు రోజుల కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చాలని కోరారు. పోలీసు కస్టడీ పేరుతో విచారణ చేసి, ఆ వివరాలను ఎంపిక చేసుకున్న ఛానళ్ల ద్వారా ప్రచారం చేసి ప్రజల్లో చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీయాలనే లక్ష్యంతో దర్యాప్తు సంస్థ వ్యవహరిస్తోందన్నారు.సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ప్రత్యేక పీపీ వివేకానంద వాదనలు వినిపిం చారు. అరెస్టు అనంతరం పూర్తిస్థాయిలో విచారించడానికి తగిన సమయం లేదన్నారు. పోలీసు కస్టడీలో విచారణ చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. విచారణకు సహకరించాలని ఇద్దరికి నోటీసు ఇస్తే విదేశాలకు వెళ్లిపోయారని, షెల్ కంపెనీలకు మళ్లించిన ప్రజాధనం ఎవరికి చేరింది అనేది ఇంకా తేల్చాల్సి ఉందని చెప్పారు. ఇది రూ.371 కోట్ల ప్రజాధనం వ్యవహారం అన్నారు. వాస్తవాలు వెలికితీయాలం టే పోలీసు కస్టడీలో విచారణ అవస రం అన్నారు. ఇరువై పులా వాదనలు విన్న న్యాయమూర్తి నిర్ణయాన్ని గురువారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. చంద్రబా బు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్నందున ఏసీ బీ కోర్టు తీర్పును గురువారం నుంచి శు క్రవారానికి వాయిదా వేశారు.

## ఇంజనీరింగ్ తుదిదశలో 9,120 మందికి
# సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి



విజయవాడ సెప్టెంబర్ 21 ( )ఇంజనీరింగ్ ప్రవేశాలకు సంబంధించిన ఎపి ఇఎపి సెట్ 2023 తుదిదశ అడ్మిషన్ల ప్రక్రియ తుదిఫలితాలను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ అడ్మిషన్ల కన్వీనర్ చదలవాడ నాగరాణి గురువారం విడుదల చేసారు.చివరి దశలో 50,378 అభ్యర్థులు ఎంపిక ప్రక్రియను వినియోగించుకోగా వారిలో 9,120 మందికి వివిధ కళాశాలల్లో సీట్లు కేటాయించారు. మొత్తం 254 కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లు 1,21,997 ఉండగా 94,407 సీట్లను భర్తీ చేసామని నాగరాణి ఈ సందర్భంగా వివరించారు. 26 విశ్వవిద్యాలయ కళాశాలల్లో 7,531 సీట్లకు గాను 5,513 సీట్లు భర్తీ చేసామన్నారు. 222 ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు ఉండగా అక్కడ 1,10,343 సీట్లు ఉన్నాయని వీటిలో 85,111 సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు.ఆరు ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 4,123 సీట్లు కన్వీనర్ కోటాలో ఉండగా 3783 భర్తీ అయ్యాయన్నారు.ఎపి ఇఎపి సెట్ 2023లో అర్హత పొందిన అభ్యర్థుల మొత్తం సంఖ్య 1,57,513 కాగా చివరి దశ వరకు నమోదు చేసుకున్న అభ్యర్థులు 1,04,448గా ఉన్నారు.నమోదు చేసుకున్న వారిలో అర్హులైన అభ్యర్థుల సంఖ్య 1,03,856గా ఉంది. ప్రత్యేకించి తుది దశలో నమోదు చేసుకున్న అభ్యర్థులు 1277 మంది ఉ న్నారు.ఈ దశలో కళాశాలల మార్పులకు సంబంధించి 20,202 అభ్యర్ధనలు నమోదు కాగా వాటిని కూడా పరిగణన లోకి తీసుకుని అడ్మిషన్ల ప్రక్రియ ముగించామని చదలవాడ నాగరాణ వివరించారు.ఇప్పటికే మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం అయినందున 25వ తేదీ లోపు విద్యార్థులు అయా కళాశాలల్లో ప్రవేశాలు తీసుకోవాలన్నారు.

# నవదీప్‌పై కఠిన చర్యలొద్దు: హైకోర్టు



హైదరాబాద్: మాదక ద్రవ్యాల కేసులో నిందితుడైన సినీ నటుడు పల్లపోలు నవదీప్‌పై కఠిన చర్యలు తీసుకోరాదంటూ బుధవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఒకవేళ దర్యాప్తులో భాగంగా నవదీప్‌ను విచారించాలనుకుంటే సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసు జారీ చేసి విచారణ చేపట్టవచ్చంది. గుడిమల్కాపూర్ పోలీసులు నమోదు చేసిన మాదక ద్రవ్యాల కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ నవదీప్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.సురేందర్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా తనను 29వ నిందితుడిగా పేర్కొన్నట్లు తెలిసిందని, అంతేగాకుండా పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నట్లు తెలిసిందన్నారు. పోలీసులు ఈ కేసులో సమర్పించిన రిమాండ్ నివేదికలో పిటిషనర్‌ను మాదకద్రవ్యాల వాడకందారుగా మాత్రమే పేర్కొన్నారని, సరఫరాదారుగా పేర్కొనలేదన్నారు.వాడకందారుకు చట్టంలో రక్షణ ఉందని, ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. ఒక నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం, నిందితుడితో ఉన్న ఒక మెసేజ్ ఆధారంగా కేసులో ఇరికించారన్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సారా సుదర్శన్ వాదనలు వినిపిస్తూ పిటిషనర్ వినియోగదారో, సరఫరాదారో విచారణలోనే తెలుస్తుందన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి సీఆర్‌పీసీ 41ఏను అనుసరించాలని పోలీసులను ఆదేశించారు.

## తెలుగు సినీ పరిశ్రమను వైకాపా నేతలు కించపరిచారు: బాలకృష్ణ

అమరావతి: అసెంబ్లీలో తెలుగు సినిమా కళాకారులను వైకాపా ఎమ్మెల్యేలు ఘోరంగా అవమానించారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధ్వజమెత్తారు. సినీ రంగం నుంచే ఎన్టీఆర్ అసెంబ్లీకి వెళ్లి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టారని ఆయన గుర్తుచేశారు.సభలో తనకు మాత్రమే అవమానం జరగలేదని, మొత్తం తెలుగు సినీ పరిశ్రమని అధికార పార్టీ నేతలు కించపరిచారని ఆరోపించారు. శాసనసభలో సస్పెండ్ అనంతరం మల్కాపురం గ్రామంలో తెలుగుదేశం ఎమ్మెల్యేలు మీడియా సమావేశం నిర్వహించారు.తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై పెట్టిన కేసు అక్రమమని, దీనిపై పోరాటం ఆపేది లేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. అసెంబ్లీలో మీసం మెలేసి, తొడ కొట్టిందీ వైకాపా ఎమ్మెల్యేలేనన్న ఆయన.. తాను చేయని పనిని చేసినట్లు అసత్యాలు సృష్టించారన్నారు. స్పీకర్ చేతా అబద్ధాలు చెప్పించారని దుయ్యబట్టారు. మంద బలంతో విర్రవీగుతున్న వైకాపా ఎమ్మెల్యేలకు తగిన మూల్యం తప్పదన్నారు. ప్రజలే వారికి త్వరలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబుపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకొని.. అసెంబ్లీలో సీఎం జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే నినాదంతో అసెంబ్లీకి వెళ్లామని తెలిపారు. ఇవాళ అసెంబ్లీకి ఒక దుర్దినమన్న అచ్చెన్న.. 200 మంది మార్షల్స్‌ను పెట్టి సభ జరుపుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. స్పీకర్ తీరు చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. మంత్రి నేరుగా మీసం మెలేసి బూతులు తిట్టినా ఎలాంటి చర్యలు లేవని దుయ్యబట్టారు.ములాఖాత్, మిలాఖాత్‌లతోనే పుట్టిన పార్టీ వైకాపా అని ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. దిల్లీకి సీఎం వెళ్లి ఎవరితో ములాఖాత్, మిలాఖాత్ అవుతున్నారని ప్రశ్నించారు. దశాబ్ద కాలంగా జగన్ ఆస్తుల కేసు ప్రస్తావన రాకపోవడానికి ఏ ములాఖాత్, మిలాఖాత్ కారణమని నిలదీశారు. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా పక్కకు పోలేదన్నారు. 144 సెక్షన్, 30ఏ శాసనసభా పక్ష ఉపనేత నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుపై వాస్తవాలు తెలియాలంటే.. తమ పవర్ పాయింట్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# రాష్ట్రం లో అభివృద్ధి శూన్యం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

నర్సాపురం సెప్టెంబర్ 21:రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది, మద్యం, మట్టి, ఇసుక మాఫియా కు నడుస్తోంది.భూకబ్జా లు, స్కామ్ లు చేస్తున్నా ఆడిగేదెవరన్నట్లు రాష్ట ప్రభుత్వం వ్యవహారిస్తుంది అని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా నర్సాపురం లో ప్రధాని మంత్రి మోదీ పుట్టిన రోజు న నరసాపురం లో సేవా పక్వాడా, ప్రజా సేవా చేసేందుకు ఒక వేదికగా అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రంలో గురువారం బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ దౌర్జన్యం తో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలన్ని తరలిపోతున్నాయి, రాష్ట్రంలో ని చదువుకున్నా విద్యావంతులు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలు, విదేశాల కు తరలి వెళ్లిపోవడం చాలా బాధాకరం అని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని ఎద్దేవా చేశారు.మహిళ బిల్లు కోసం ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తుంటే రాష్ట్రంలో జగన్ మద్యం విక్రయాలుకోసం తహ తహ లాడుతూ జేబులు నింపుకుంటున్నారు అని అన్నారు. అంతేకాకుండారాష్ట్రంలో దశలు వారీగా మద్య నిషేధం చేస్తామని చెప్పిన సీఎం మద్యం బాండ్లు పై 10.77 లక్షలు కోట్లు అప్పులు ఎలా చేశారు అని ప్రశ్నించారు. అంతే కాదు దశల వారిగా పాక్షికంగా గాని, సంపూర్ణంగా మద్యం నిషేధం విధించకూడదని సంతకం పెట్టినట్లు చెప్పారు.రాష్ట్రం లో 80 లక్షల మంది మద్యం సేవిస్తున్నట్లు, అంటే ఒక్కో వ్యక్తి రోజుకి ఆదాయం రూ 200 అయితే,మొత్తం రోజుకు 160 కోట్లు, నెలకు 4.800 కొట్లు, సంవత్సరానికి 50.600 కోట్లు ఆదాయం వస్తున్నట్లు స్పష్టం చేశారు.





ఒక చేత్తో జేబు నింపుకుని, ఇంకో చేత్తో ప్రజలకు డబ్బులు పంపిణీ చేస్తూ రాష్ట్రంలో ఏ విధమైన అభివృద్ధి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, కోడూరి లక్ష్మయ్య, జిల్లా బిజెపి అధ్యక్షుడు నార్ని తాతాజీ, మేకల సతీష్, ఉన్నమాట్ల కబర్ధి, బిజెపి సీనియర్ నాయకులు పేరాల మోహన్, పులపర్తి వెంకటేశ్వరరావు, యువమోర్చా నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'చర్చించే ధైర్యం మాకుంది..!'

### చైనా సరిహద్దు వివాదంపై కేంద్ర మంత్రి

దిల్లీ: చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే.ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా.. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు .'చంద్రయాన్-3' సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజయాలపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దును రక్షించడంలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ.. చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవనెత్తారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. ''నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.'' అని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా.. 2020లో గల్వాన్ ఘర్షణల అనంతరం భారత్- చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య విడతలవారీ చర్చలతో సరిహద్దులోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే, ఇప్పటికీ అయిదారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు. మరోవైపు.. చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తుతూనే ఉన్నాయి. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి.



# సంపాదకీయం

శుక్రవారం 22-09-2023

## నెరవేరిన 3 దశాబ్దాల కల

మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ చట్టం బిల్లు) లోక్‌సభ ఆమోదం పొందింది. బిల్లుపై ఓటింగ్ స్లిప్ ద్వారా జరిగింది. బిల్లుకు అనుకూలంగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా రెండు ఓట్లు పోలయ్యాయి. ఓటింగ్ సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఉన్నారు.మూడింట రెండొంతుల మెజారిటీతో బిల్లు ఆమోదం పొందిందని లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. కొత్త పార్లమెంట్ లో ఆమోదం పొందిన తొలి బిల్లు ఇదే. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు నేతలు ఇది చారిత్రాత్మక ఘట్టమన్నారు. నారీ శక్తి వందన్ బిల్లు' లోక్‌సభలో ఆమోదం పొందడంతో దేశప్రజలకు అభినందనలు తెలిపారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత ప్రధాన మంత్రి మోడీ ట్వీట్ చేశారు. ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా కోటా బిల్లు ఆమోదం పొందడం పట్ల సంతోషంగా ఉందని, సహకరించిన ఎంపీలకు పార్టీలకతీతంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మోడీ తెలిపారు. నారీ శక్తి వందన్ బిల్లు ఒక చారిత్రాత్మక చట్టం, ఇది మహిళా సాధికారతను మరింత పెంపొందిస్తుందన్నారు. రాజకీయ ప్రక్రియలో మహిళలు మరింత ఎక్కువ భాగస్వామ్యం అయ్యేందుకు బిల్లు అవకాశం కల్పిస్తుందని మోడీ తెలిపారు. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. నారీ శక్తి వందన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందిందని, ఇది మన దేశానికి చారిత్రాత్మకమైన ముందడుగు అని అన్నారు. ప్రధాని మోడీ ఊహించిన బిల్లు మహిళా సాధికారత చరిత్రలో కొత్త అధ్యాయం అన్నారు. సమానమైన, లింగ-సమగ్ర అభివృద్ధిని బిల్లు ప్రోత్సహిస్తుందన్నారు. మహిళల నేతృత్వంలోని పాలనకు మోడీ ప్రభుత్వ చిత్తశి?ద్ధితో పని చేస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. ఎరుపు, ఆకుపచ్చ స్లిప్పులను సభ్యులందరికీ అందజేశారు. అనంతరం ఓటింగ్ జరిగే ప్రక్రియపై లోకసభ సెక్రటరీ జనరల్ సభ్యులకు వివరించారు. బిల్లుకు మద్దతు తెలిపినట్లయితే 'ఎస్' అని ఆకుపచ్చ స్లిప్పుపై రాయాలి. వ్యతిరేకిస్తే ఎరుపు స్లిప్పుపై 'నో' అని రాయాలని చెప్పారు. అనంతరం ఓటింగ్ నిర్వహించారు. రాజ్యాంగ సవరణ కూడా ఉండటంతో మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ చేపట్టారు. ఓటింగ్‌కు కొద్దిసేపటి ముందు ప్రధాని మోడీ సభలోకి వచ్చారు.కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, సోనియా గాంధీ, మహువా మోయిత్రా, కనిమోళి, సుప్రియా సూలే, నవనీత్ కౌర్ సహా 60 మంది సభ్యులు 'నారీ శక్తి వందన్ బిల్లు'పై చర్చలో పాల్గొన్నారు. చర్చ సందర్భంగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్, రాణి దుర్గావతి, రాణి చెన్నమ్మ, రాణి అహల్యాబాయి, రాణి లక్ష్మి వంటి నాయికల గురించి ప్రస్తావించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ (నూట ఇరవై ఎనిమిదవ సవరణ) బిల్లు, 2023పై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. రాజ్యసభలో ఈ బిల్లుపై చర్చకు ఏడున్నర గంటల సమయం కేటాయించారు. విపక్షాలు కూడా ఈ బిల్లుకు మద్దతు తెలుపుతుండటంతో అక్కడ సైతం ఇది ఆమోదం పొందంది. ఉభయ సభల ఆమోదం పొందడంతో.. మూడు దశాబ్దాల ప్రయత్నం ఫలించింది. చాలా ప్రతిపక్ష పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చాయి. వెంటనే దీనిని అమలు చేయాలని.. ఓబీసీ కోటాను చేర్చాలని డిమాండ్ చేశాయి. ఇది ఒక పెద్ద అడుగు అని పేర్కొన్న ప్రభుత్వం, జనాభా లెక్కలు, డీలిమిటేషన్ అవసరమని పేర్కొంది.బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, స్మృతి ఇరానీ, అర్జున్ మేఘవాల్, ఇతర నేతలు విపక్షాల వాదనలపై స్పందించారు. ప్రతిపక్షం వైపు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చర్చను ప్రారంభించారు. దీని తరువాత, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, సమాజ్‌వాదీ పార్టీ ఎంపి డింపుల్ యాదవ్, డిఎంకె ఎంపి కనిమొళి, టిఎంసి ఎంపి మహువా మొయిత్రా సహా చాలా మంది మహిళా ప్రతిపక్ష ఎంపిలు ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.ఈ బిల్లులో ఓబీసీలు, ముస్లింలకు రిజర్వేషన్లు లేనందున ఈ బిల్లుకు మద్దతివ్వకూడదని కొందరు సోషల్ మీడియాలో చెబుతున్నారు. మీరు ఈ బిల్లుకు మద్దతివ్వకపోతే, రిజర్వేషన్లు త్వరలో జరుగుతాయా? ఈ బిల్లుకు మద్దతిస్తే కనీసం గ్యారెంటీ అయినా ఇస్తామన్నారు.రాహుల్ గాంధీని ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ, "ఓబీసీ రిజర్వేషన్లు, డిలిమిటేషన్ సమస్య లేదా జనాభా లెక్కల గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి, వాటన్నింటికీ నేను సమాధానం ఇస్తాను.. అన్నింటిలో మొదటిది, ప్రస్తుత రాజ్యాంగంలో మూడు రకాల ఎంపీలు ఉన్నారు, వారు వచ్చారు. జనరల్, ఎస్సీ, ఎస్టీ కేటగిరీల నుంచి ఈ మూడు కేటగిరీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం? ఇప్పుడు మూడొంతుల సీట్లు రిజర్వ్ చేయాలంటే ఆ సీటు ఎవరు నిర్ణయిస్తారు.. మేం చేయాలా.. వాయనాడ్ వస్తే.. రిజర్వ్ చేస్తే మేం రాజకీయం చేశామని మీరు చెబుతారు.రాహుల్ గాంధీని ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ..ప్రభుత్వాన్ని కార్యదర్శులు నడుపుతున్నట్లు భావిస్తున్నారని అన్నారు. కేబినెట్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నడుస్తోంది. దేశాన్ని నడిపే వ్యక్తుల్లో ఓబీసీలు ముగ్గురే ఉన్నారని అన్నారు. దేశాన్ని ప్రభుత్వం నడుపుతుందని నేను అంటున్నాను. దేశ విధానాలను మంత్రివర్గం నిర్ణయిస్తుంది. ఈ దేశ పార్లమెంట్ అది చేస్తుంది.

## అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీలకు నిధులు విడుదల చేయాలి..డి హెచ్ పి ఎస్ డిమాండ్



కోసిగి, సెప్టెంబరు 21(విభారె న్యూస్) దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో గురువారం రోజు కోసిగి మండలం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు మండల సమితి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమనీ ఓం ఓంకార్ స్వామి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి హెచ్ ప్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాజేంద్ర పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ నిధులు విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీలను పాలకులు మోసం చేస్తున్నారని అన్నారు జనాభా దామాసా ప్రకారం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు కోనేరు రంగారావు భూ సిఫారసులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం దళితుల అయినటువంటి మట్టి గుంతలు తీసేవారికి కనీస అవసరాలు అయినా పరికరాలు పార, షలికి,బాలే, స్మశానాలలో వారికి అవసరమైన నీరు సౌకర్యం కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని వారు అన్నారు అనంతరం సిపిఐ మండల కార్యదర్శి ఎం గోపాల్ ఆధ్వర్యంలో నూతన మండల మట్టి గుంతలు తీసే కమిటీని ఎనుకున్నారు మండల కార్యదర్శిగా కోసిగయ్య అధ్యక్షులుగా బాబు ఉపాధ్యక్షులుగా రాము సహాయ కార్యదర్శులుగా రామయ్య పదిమంది కమిటీ సభ్యులుగా ప్రకటించారు ఈ కార్యక్రమంలో డి హెచ్ ప్ ఎస్ మండల అధ్యక్షుడు తిక్కయ్య,ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్.ఈరేష్, దళిత నాయకులు,లక్ష్మన్న, రాముడు, నరసయ్య ఏలప్ప,బాబు, నరసిహులు,పరిషప్ప, తదితరులు పాల్గొన్నారు

## యుటిఎఫ్ ప్రచార బైక్ యాత్ర జయప్రదం చేయండి

### -యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప







ఎమ్మిగనూరు సెప్టెంబర్ 21 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 సంవత్సరాల సందర్భంగా ఈనెల22న పత్తికొండలో ప్రారంభమయ్యే ప్రచారయాత్రను జయప్రదం చేయాలని యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి, జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 1974లో స్థాపించటం జరిగింది. 2024 వ సంవత్సరానికి స్థాపించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు ఒకటి, అలాగే అనంతపురం జిల్లా హిందూపురం నుండి విజయవాడ వరకు రెండవ ప్రచార యాత్ర రేపు ప్రారంభం అవుతుందని తెలిపారు. హిందూపురం లో ప్రారంభం అయ్యే ప్రచారయాత్ర 22వతేది జిల్లా లోని పత్తికొండ లో ప్రవేశించి కోడుమూరు, కర్నూలు లో యాత్ర కోనసాగుతుందని తెలిపారు యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల అధ్యయనం కోసం ఈ రెండు ప్రచార జాతాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటన చేస్తున్నాయి. ప్రాథమిక విద్యారంగం ప్రాథమిక పాఠశాలలకు మూసివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రాథమిక విద్యారంగం బలోపేతానికి మేధావులతో చర్చించి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టుగా మారనున్న జిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. గత మూడు నెలలుగా ఉపాధ్యాయ లోకం ఇప్పటికీ జీతాలు అందుకు లేని పరిస్థితిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా లో22వతేది జరిగే యూటీఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవాల ప్రచార యాత్ర కార్యక్రమంలో ఉపాధ్యాయులు యుటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు యస్.దావీదు, నరసింహులు, దేవపాల్, జిల్లా అడిట్ కమిటీ సభ్యులు కౌలన్న,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లారి నాగరాజు, మండలాల బాధ్యులు కె.శివకుమార్, చంద్రపాల్, యం. రాజు,పెద్దారెడ్డి,కె.లక్ష్మన్నయ స్.విజయ్ కుమార్,వై. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ప్రచార బైక్ యాత్ర జయప్రదం చేయండి

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప పిలుపు





కోసిగి, సెప్టెంబరు 21(విభారె న్యూస్) ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 సంవత్సరాల సందర్భంగా ఈనెల22న పత్తికొండలో ప్రారంభమయ్యే ప్రచారయాత్రను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప పిలుపునిచ్చారు. కోసిగి మండల అధ్యక్షఉప్రధానకార్యదర్శులు లక్ష్మికాంతరెడ్డి,విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో రెండు టీంలుగా మండలంలోని అన్ని పాఠశాలల్లో సభ్యత్వ క్యాంపైన్ చేయడమైనది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 1974లో స్థాపించటం జరిగింది. 2024 వ సంవత్సరానికి స్థాపించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు ఒకటి, అలాగే అనంతపురం జిల్లా హిందూపురం నుండి విజయవాడ వరకు రెండవ ప్రచార యాత్ర నేడు ప్రారంభం అవుతుందని తెలిపారు. హిందూపురంలో ప్రారంభం అయ్యే ప్రచారయాత్ర 22వతేది జిల్లాలోని పత్తికొండలో ప్రవేశించి కోడుమూరు, కర్నూలు లో యాత్ర కోనసాగుతుందని తెలిపారు యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల అధ్యయనం కోసం ఈ రెండు ప్రచార జాతాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటన చేస్తున్నాయి. ప్రాథమిక విద్యారంగం ప్రాథమిక పాఠశాలలకు మూసివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రాథమిక విద్యారంగం బలోపేతానికి మేధావులతో చర్చించి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టుగా మారనున్న జిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. గత మూడు నెలలుగా ఉపాధ్యాయ లోకం ఇప్పటికీ జీతాలు అందుకు లేని పరిస్థితిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో22వతేది జరిగే యూటీఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవాల ప్రచార యాత్ర కార్యక్రమంలో ఉపాధ్యాయులు యుటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు యస్.దావీదు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యం.నాగరాజు, నాయకులు పెద్దారెడ్డి,లక్ష్మన్న, శంకరయ్య,బి.నాగరాజు, పాలాగి,దానమయ్య,చిన్నవీరన్న,శాంతన్న,అయ్యస్వాములుఅమర్ నాథ్,తదితరులు పాల్గొన్నారు

## "మానవత్వాన్ని మతసామరస్యాన్ని చాటి చెప్పిన... మల్లెల గ్రూప్స్.."




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 21 విభారె న్యూస్.మన మతం మన తత్వం మానవత్వం అనే నినాదంతో సేవ అనే ఆయుధాన్ని చేతబట్టి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు.అందులో భాగంగానే ఎమ్మిగనూరు పట్టణంలోని వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా, దారి వెంట వెళ్లే భక్తాదులకు బిస్కెట్స్, నీళ్లు, మజ్జిగ, రస్నా ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, ఎమ్మిగనూరు ప్రాంతంలో ఇలాంటి మానవత్వం కలిగిన మనుషులు ఉండటం వల్ల, ఎమ్మిగనూరు ప్రాంతము ప్రశాంతతకు నిదర్శనంగా ఉండటం జరిగింది. డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు మన మతం మన తత్వం మానవత్వం అనేది నినాదాన్ని చేతపట్టి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషం.ఆల్ఫ్రెడ్ రాజు ఒక క్రిస్టియన్ అయి ఉండి, కుల మత ప్రాంత భేదం లేకుండా సేవ చేయడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని భగవంతుడైన ఆ విగ్నేశ్వరుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా వినాయక కేంద్ర మండలి సభ్యులు కూడా, ఆల్ ఫ్రెడ్ రాజు సేవలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఇస్మాయిల్, ఎంపీజే రాష్ట్ర నాయకులు ఎల్ఎండి ఖాదర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు వసుంధర పరుశురాం అజిత్ మరియు మల్లెల గ్రూప్ సభ్యులు సతీష్ సామేలు జోసఫ్ గోవిందు మొదలగువారు పాల్గొనడం జరిగింది.


## మాజీ ఐఏఎస్ అధికారి తెరవెనుక మంత్రాంగం

గుంటూరు, సెప్టెంబర్ 21, అధికారయంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన ఆ మాజీ అధికారి ఇప్పుడు తెరవెనుక మంత్రాంగం చేస్తున్నారు. మొదటిసారి ఎదురైన చేదు అనుభవంతో ఈసారి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఈమాత్రం అవకాశం ఇవ్వాలేకానీ అల్లుకుపోనూ అంటూ స్పీడ్ పెంచేశారా ఎక్స్ ఐఏఎస్. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు టీడీపీ ఇంచార్జిగా రిటైర్డ్ ఐఏఎస్ రామాంజనేయులను నియమించారు పార్టీ అధినేత చంద్రబాబు. చాలా కాలంగా ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గానికి ఓసీ నేతను టీడీపీ ఇంచార్జిగా కొనసాగించింది. సామాజికవర్గ కోణంలో సరైన అభ్యర్థికోసం అన్వేషించి చివరికి రామాంజనేయులుని ప్రత్తిపాడులో దించింది.ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మూడు ఎస్సీ నియోజకవర్గాల్లో ప్రత్తిపాడు ఒకటి. ఈ సీట్లలో రెండిటిని మాలలకు, ప్రత్తిపాడు మాత్రం మాదిగ సామాజికవర్గానికి ఇస్తూ వచ్చింది టీడీపీ. గత నాలుగు ఎన్నికల్లో రెండుసార్లు కందుకూరి వీరయ్యకి టికెట్ ఇస్తే 2014లో రావెల కిషోర్ బాబుకు, 2019లో డొక్కా మాణిక్య వరప్రసాద్‌కి టీడీపీ టికెట్లిచ్చింది. ఇందుకు ఒక్క రావెల మాత్రమే గెలిచి మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. వీరిలో రావెల, డొక్కా ఇద్దరూ టీడీపీని వీడారు. దీంతో మాదిగ సామాజికవర్గంనుంచి ప్రత్తిపాడుకు మరో నేతకోసం గట్టి కసరత్తే చేసింది విపక్షపార్టీ. ఈక్రమంలోనే గతంలో గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, కీలకశాఖల ఉన్నతాధికారిగా పనిచేసిన రామాంజనేయులును తెరపైకి తెచ్చింది.డొక్కా మాణిక్యవరప్రసాద్ టీడీపీని వీడినప్పటినుంచీ సీనియర్ నేత మాకినేని పెదరత్తయ్య ప్రత్తిపాడు ఇంచార్జిగా కొనసాగుతున్నారు. అయితే ఎన్నికలు దగ్గరపడుతున్నా ఓసి వర్గ నేత పార్టీ ఇంచార్జిగా ఉండటంపై టీడీపీ కేడర్ కూడా అసంతృప్తిగా ఉంది. ఇదే సమయంలో రావెల కిషోర్‌బాబు మళ్లీ టీడీపీ గూటికి చేరతారని, ఆయనకే టికెట్ ఇస్తారన్న ప్రచారం జరిగింది. అయితే రావెల తిరిగొచ్చే అవకాశాలు లేవని కన్ఫం కావటంతో ఇక ఆలస్యం చేయకుండా మాదిగ సామాజికవర్గ నేతను ఇంచార్జిగా పెట్టాలనుకుంది టీడీపీ అధినాయకత్వం. అన్ని లెక్కలూ వేసుకున్నాక మాజీ ఐఏఎస్ రామాంజనేయులుకు ప్రత్తిపాడు బాధ్యతలు అప్పగించింది. వెంటనే రంగంలోకి దిగిన రామాంజనేయులు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత నియోజకవర్గ కేడర్‌ని ముందుండి నడిపిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రత్తిపాడులో ఆయనే పోటీ చేస్తారని ఫిక్సయిపోయారు ప్రత్తిపాడు తమ్ముళ్లు.2019 ఎన్నికల్లో కర్నూలు జిల్లా కోడుమూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు రామాంజనేయులు.

## ఓ.ఎన్.సి.గ్యాస్ కలెక్షన్స్ సెంటర్ ను తనిఖీ చేసిన ఎస్పీఎఫ్ కమాండెంట్ డా. కె.ఎన్ రావు

కోనసీమ,విజయవాడ నుండి ఇటీవల బదిలీపై వచ్చి ఎస్.పి.ఎఫ్ రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కొండా నరసింహారావు తొలిసారి తన పర్యటనలో భాగంగా గురువారం మండపేట లో గల ఓ.ఎన్. జి. సి కి చెందిన జి.జి.ఎస్ ను సందర్శించారు. ముందుగా ఆయన సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రాంగణంలో మామిడి మొక్కను నాటారు. ఎస్.పి.ఎఫ్ సిబ్బంది యొక్క పని తీరును పరిశీలించి తగు సూచనలు జారీచేశారు. తదుపరి ఓ .ఎన్.జి.సి అధికారులతో సమావేశమై ఎస్.పి. ఎఫ్ తమ సంస్థకు కల్పిస్తున్న పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లను వివరించారు. ఆయన వెంట డి ఎస్.పి ఓ కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ నక్కా సత్యనారాయణ ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం, శాసనసభ, హైకోర్టు, విమానాశ్రయాలు, విద్యుత్తు, జల ప్రాజెక్టులు, నగదు నిల్వల కేంద్రాలు, తిరుపతి, విజయవాడ, శ్రీకాళహస్తి, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం వంటి ప్రధాన దేవాలయాలకు, ఓ.ఎన్.జి.సి వ్యవస్థకు, ప్రముఖుల వ్యక్తిగత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం భద్రత కల్పిస్తున్నారు.

## మునిసిపల్ డి ఎం ఎ కోటేశ్వరరావు ను కలిసిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్న కేశవ రెడ్డి.



కర్నూలు సెప్టెంబర్ 21 విభారె న్యూస్.గురువారం నాడు విజయవాడలో మున్సిపల్ డి ఎం ఎ కోటేశ్వరరావుని ఎమ్మిగ నూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పట్టణ అభివృద్ధి గురించి చర్చించినారు.


## ఆదార్ ఈ కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలి ఎంపీడీఓ ప్రభాకర్



పెద్దకడబూరు సెప్టెంబరు 21: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో ఎంపీడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబు కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ, మీ గ్రామ సచివాలయంలో కచ్చితంగా ఆధార్ మరియు ఇ.కె.వై.సి. కచ్చితంగా అప్డేట్ చేయించుకోండి, మీ బ్యాంకు అకౌంటు ఏ బ్యాంకులో ఉందో ఆ బ్యాంకు వెళ్లి యన్ పి.సి.ఐ. కచ్చితంగా లింకు చేయించుకోండి, యన్.పి.సి.ఐ లింకు సక్రమంగా ఉండి కూడా మీకు పేమెంటు రాకపోతే, పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసుకోండి, గ్రామ సచివాలయంలో ఆధార్ అప్డేట్ చేయించుకున్న,ఇ.కె.వై.సి చేయించుకున్న ఒక రసీదు మీకు ఇస్తారు, అది మీ మేటికు గాని, మీ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గాని, లేదా పెద్దకడబూరు ఉపాధి పథకం ఆఫీసులో గాని, ఇచ్చి మీ జాబ్ కార్డు కు అప్డేట్ చేసుకోండి, పై విషయాలు అప్డేట్ కానీ జాబు కార్డులు, వారి పేర్లు, తొలగిపోతాయి. కాబట్టి ప్రతి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈనెల 25.9.23 తేదీలోగా కచ్చితంగా చేయించుకోండి.

## సోమప్ప నగర్ లో రోడ్లు వెంటనే వేయాలి.

### ప్రజల ఇబ్బందులు తొలగించాలి - సిపిఎం.



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 21 విభారె న్యూస్.పట్టణంలోని సోమప్ప నగర్ లో రోడ్లు వేయాలని గణేశునికి మొర పెట్టుకున్న స్థానిక ప్రజలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గోవింద్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో గత 40 సంవత్సరాల కిందట వేసిన రోడ్లు శిథిలావస్థకు చేరుకొని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ముసలి వాళ్లు, గర్భిణీలు, పిల్లలు శిథిలావస్థకు చేరుకున్న రోడ్ల వల్ల ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నా అధికారులు, ప్రభుత్వము పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలలో ప్రయాణి స్తున్న ప్రయాణిస్తున్న సందర్భంగా గుంతలమైన శిథిలమైన రోడ్లలో ప్రయాణం నరకాన్ని తలపిస్తున్నాయి. ఎమ్మిగ నూరు మున్సిపాలిటీ కమిషనర్ గంగిరెడ్డి ప్రతిరోజు మీడియాలో ఎమ్మిగనూరు పట్టణంలో రోడ్లన్నీ టెండర్లు అయ్యాయని, పనులు మొదలు పెడతామని, ప్రకటనలు చేయడం తప్ప, ఆచరణలో రోడ్ల పరిస్థితి గురించి పట్టించుకునే పాపాన పోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి సోమప్ప నగర్ లోవెంటనేరోడ్లువేసి, ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. తక్షణమే రోడ్ల సమస్యపరిష్కరించకపోతే పట్టణంలోని ప్రజలను సమీకరించి, ఆందోళన నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు.

## గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు ను కలిసిన ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్)

కర్నూలు, సెప్టెంబర్ 21 విభారె న్యూస్ : కర్నూలు నగరంలో గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని గురువారం విజయవాడలో ని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) జాతీయ అధ్యక్షుడు కె అక్కులప్ప నాయక్ ,రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప , రాష్ట్ర కార్యదర్శి ఎం .విష్ణు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతో మంది గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి కాలేజ్ హాస్టల్లేకపోవడంతో ఉన్నత చదువులు చదవలేక గిరిజన బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి తక్షణమే ప్రభుత్వం గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్ త ది త ం ల ు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోండి

- వేగవంతంగా ప్రభుత్వ భవనాలు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు
- త్వరలోనే 60 లక్షలతో గ్రామాల్లో తాగునీటి, సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం.
- సర్వ సభ్య సమావేశం లో ఎంపీపీ వై. గిరిజమ్మ



మంత్రాలయం, సెప్టెంబర్,21, (విభారేన్యూస్) :ఈ నెల 30వ తేది నుంచి 15 రోజుల పాటు జరగబోయే జగనన్న సురక్ష కార్యక్రమాని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వై. గిరిజమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, ఎంపీడీవో మణిమంజరి, సర్పంచ్ భీమయ్య అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా శాఖల అధికారులు అభివృద్ధి వివరాలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ వై. గిరిజమ్మ మాట్లాడుతూ వర్ష కాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి 30వ తేది నుంచి జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో ముందుగా వైద్యాధికారులు ఇంటింటికీ వచ్చి సర్వే చేసిన తర్వాత జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యాధికారుల ద్వారా వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. కాబట్టి అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కల్లుదేవకుంట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించడమే కాకుండా కాన్పులు కూడా చేయడం ఎంతో అభినందనీయం. నెలకు 20 కాన్పులు చేస్తున్నారని గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు లు చేసుకుని సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. కల్లుదేవకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాగునీటి పైపు లైన్, విధీ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో మండలంలో సచివాలయ భవనాల నిర్మాణాల్లో భాగంగా 20 గాను 18 భవనాలు నిర్మాణంలో ఉండగా 10 బిల్డింగ్ లు పూర్తి అయ్యాయి. 8 ప్రారంభించడం జరిగింది. 25 ఆర్బీకే కేంద్రాలు ఉండగా 4 పూర్తి 1 ప్రారంభోత్సవ, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు 19 మంజూరు కాగా 8 నిర్మాణం లో ఉండగా 3 పూర్తి అయ్యాయి. చెట్నేహల్లి, సూగూరు లో అసలు ప్రారంభం కాలేదు. త్వరలోనే పెండింగ్ లో ఉన్న భవనాల నిర్మాణ పనులను గుత్తేదారులు సకాలంలో నిర్మిస్తే ప్రభుత్వం ఇప్పుడు వారం వారం జరిగిన పనులకు డబ్బులు చెల్లించడం జరుగుతుంది. అంతే కాకుండా ఎన్. ఆర్. జీ. ఎస్. ద్వారా 60 లక్షలు నిధులు మంజూరు అవుతాయి అయితే ఆర్డబ్ల్యూఎస్ కు 30 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖ కు 30 లక్షలు కేటాయించి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి, సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య ను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. జగనన్న కాలనీల్లో ఎక్కడైనా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల వివరాలను మా దృష్టికి తీసుకుని వస్తే వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. మండలంలో 2535 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టగా బీపీఎల్:924,బీఎల్:9 24,ఆర్ఎల్:123,స్లాబ్ :26,పూర్తి: 623 కాగా అందరికీ సకాలంలో బిల్లులు కూడా రావడం జరిగింది. మండలంలోని ఇంటింటికీ రేషన్ పంపిణీ లో భాగంగా ఎండీవో లు ఇంటింటికీ వెళ్లి ఖచ్చితంగా సరుకులు అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండలంలో 36 రేషన్ షాపులు ఉండగా 19196 రేషన్ కార్డుల ద్వారా 305 కేజీల చక్కెర, 2.95 టన్నుల రేషన్ ను పంపిణీ చేయడం జరుగుతుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2.70 లక్షల పని దినాలకు గాను 2.18 లక్షల పని దినాలు పూర్తి 1508 ఇళ్లకు 90 రోజులు ఉపాధి కల్పించి వేతనాలు కూడా చెల్లించడం పూర్తి అయింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తిక్కారెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి



మంత్రాలయం, సెప్టెంబర్,21, (విభారేన్యూస్ ):మంత్రాలయం నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పై టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ / వ్యవసాయ సలహా మండలి సభ్యులు సి. వి. విశ్వనాథ్ రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా...... మంత్రాలయం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు కి తోడుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షల వద్ద టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఇసుక, మద్యం, రేషన్ డబ్బులు తీసుకున్నారని, తీసుకోలేకపోతే ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం లో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు కదా సవాల్ కు మా ఎమ్మెల్యే ఎప్పుడు సిద్ధం. నీలాగా ప్రభుత్వ గోడౌన్ లో నిల్వ ఉన్న ప్రభుత్వ బియ్యం ను తన బియ్యం గా చూపించి వ్యాపారుల వద్ద కోట్లాది రూపాయలు డబ్బులు తీసుకుని వారికి సమాధానం చెప్పలేకపోవడంతో వారు నీ పై పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేయలేదా..... నువ్వు జైలుకు వెళ్లి రాలేదా చెప్పాలని సవాల్ విసిరారు. ఎల్లెల్సీ కాలువ ద్వారా రైతులకు అందాల్సిన నీటిని నీ పోలానికి మళ్ళించి అన్నదాతలా కడుపు కొట్ట లేదా ఇది నిజం కాదా అని ప్రశ్నించారు. నీ తూము వద్ద రైతుల పక్షాన పోరాటం చేసిన ఏకైక కుటుంబం రాంపురం రెడ్డి సోదరుల కుటుంబం వారిలో ఒక్కరైన వై. ప్రదీప్ రెడ్డి ధర్నా చేయలేదా నీకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నువ్వు మా ఎమ్మెల్యే గురించి మాట్లాడే ముందు నీ చరిత్ర ఏమో గతాన్ని గుర్తు చేసుకుని మాట్లాడితే బాగుంటుంది. టీడీపీ హయాంలో ఎమ్మెల్యే కాకపోయినా హంగామా చేయలేదా. నీరు- చెట్టు, జన్మభూమి కమిటీ ల పేరుతో పథకాలో పర్సెంటేజ్ తీసుకోలేదా అని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల కుటుంబం వారి అనుచర వర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడమే కాకుండా తన వంతు అభివృద్ధి చేస్తున్నందుకే మూడు సార్లు గెలుపించుకున్నారని ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. పుట్టుకతో రాంపురం రెడ్డి సోదరుల కుటుంబం రాజకీయ కుటుంబం నీవు నీ రాజకీయ లబ్ధి కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు గుర్తు పెట్టుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని అందుకోసం కొన్ని రోడ్డు పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిలో కూడా కొన్ని టెండర్ దశలో ఉన్నాయని త్వరలోనే అవి కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నాల్గవ సారి కూడా ఎమ్మెల్యే గా వై. బాలనాగిరెడ్డి అన్న గారు అత్యధిక మెజార్టీతో గెలవడం, నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అని పనులు పూర్తి చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అక్టోబర్ 12వ తేదీన జరగబోతున్న బహుజన రాజ్యాధికార చైతన్య సభ మీటింగ్ విషయమై చర్చిస్తున్నారు.





కోడుమూరు, సెప్టెంబర్ 21 విభారె న్యూస్ : కోడుమూరు పట్టణంలో గల స్థానిక పార్టీ ఆఫీసు నందు రేపు నెల జరగబోవు మీటింగ్ విషయమై బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్జే మల్లికల్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ గారు కర్నూల్ జిల్లా ఇన్చార్జులు బి వనమన్న అరుణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గుడిపి సామెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల నగేష్ మరియు ఎమ్మిగనూరు అరె కంటి నాగరాజ్ ఆదోని అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆలూరు అధ్యక్షులు రామలింగయ్య పత్తికొండ అధ్యక్షులు మధుశేఖర్ కోడుమూరు అధ్యక్షులు రవి ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంచార్జ్ అంద్రీ బంగారప్ప ఆయా అసెంబ్లీ ఇన్చార్జిలు మరియు మండలాల అధ్యక్షులు కూడా పాల్గొనడం జరిగింది. ముందుగా రేపు నెల జరగబోవు మీటింగ్ విషయమై నాయకులకు మరియు కార్యకర్తలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం అనంతరం కోడుమూరు పట్టణంలో వారపు సంత జరుగుతున్న ప్రదేశంలో మీ మీటింగ్ పెట్టవలసిన ప్రాంతాన్ని కూడా పరిశీలించడం జరిగింది.

# చంద్రబాబు బయటికి వచ్చే వరకు మా పోరాటం ఆగదు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి





మంత్రాలయం, సెప్టెంబర్,21, (విభారే న్యూస్ ):చంద్రబాబు నాయుడు బయటికి వచ్చే వరకు మా పోరాటం ఆగదు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు వారు మంత్రాలయం లో చంద్రబాబు కు మద్దతు గా మేము సైతం అంటు ముస్లిం మైనారిటీ లు కుర్చున్న రీలే నిరహ?ర దీక్ష లో పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేసి సంబరాలు చేస్తుకుంటున్న వైసీపీ నాయకులకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెపుతాం అని పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు ఈ దీక్ష లో కుర్చున్నావారు మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్,రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు సాయిబాబా, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్, వగరూరు అబ్దుల్ సాబ్, కోసిగి ఖలదర్ సాబ్, గౌస్, ఉసేన్ సాబ్,బెళగల్ ఉసేని,తో పాటు దాదాపు 100 మంది దీక్ష లో కుర్చున్నావారు దీక్ష కు సంఘీభావం తెలియజేసిన వారు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని,తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పన్నాగ నాగషేన స్వామి ,బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, అశోక రెడ్డి,రమేష్ గౌడ్, విజయ రామిరెడ్డి,చిన్న తుంబళం వీరేష్ గౌడ్,బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, వట్టేప్ప గారి నరసింహులు, మేకల నరసింహులు,గవిగట్టు ఈరయ్య,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,చిన్న ఈరయ్య,ప్రభాకర్ రెడ్డి, గుండేష్,వగరూరు పవన్ కూమర్ రెడ్డి, గోపాల్,కంబళదిన్ని శీను, యస్ సి సెల్ నాయకులు మారేప్ప, యోబు తదితరులు పాల్గొన్నారు

## తుంగభద్రలో ఎమ్మెల్యే ప్రార్థనలు



మంత్రాలయం, సెప్టెంబర్,(విభారే న్యూస్ ):మండలం తుంగభద్ర గ్రామంలోని దర్గా వద్ద ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ:శాంతులతో ఉండాలని, రానున్న సీఎం జగన్ మరోసారి గెలవాలని కోరినట్లు తెలిపారు. ఈయనతో పాటు వైసీపీ శ్రేణులు పాల్గొని ప్రార్థనలు చేశారు.

# ఉపాధి హామీ ద్వారా రైతులకు చెయూత



పెద్దకడబూరు సెప్టెంబరు 21:(విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం ప్రాజెక్ట్ డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు, 2023-24 సంవత్సరానికి పెద్దకడబూరు మండలంలో అన్ని గ్రామాలలో 101 మంది రైతులకు, 135 ఎకరాలలో పండ్ల తోటల పళ్ళ తోటల పెంపకంలో భాగంగా, టెంకాయ చెట్లు, మామిడి, నిమ్మ, నల్ల రేగడి పనులు, సీతాఫలం, మునగ, మల్లెపూల చెట్లు ఉచితముగా రైతులకు ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా ఈనెల 23.9.23 తేదీన ఎంపీడీవో ఆఫీసులో ఉదయం, 9 గంటలకు మొక్కల సంరక్షణ, వాటికి రెండు సంవత్సరాల వరకు ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు రైతులకు ఇస్తుంది, అన్ని అంశాల పైన హార్టికల్చర్ జిల్లా అధికారి చేత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు శ్రీ విద్య మేడం , వ్యవసాయ అడ్వైజర్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి గారు, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి జెడ్ పిటిసి రాజేశ్వరి గారు.చంద్రశేఖర్ రెడ్డి డియల్డిఓ నాగేశ్వర్ రావు అగ్రికల్చరల్ ఎవో వరప్రసాద్, ఎపిడి లోకేశ్వర్ , ఉపాధి సిబ్బంది పాల్గొంటున్నారు, కాబట్టి ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటుకున్న ప్రతి రైతు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని, కోరుతున్నాము. అందులో భాగంగా ఈరోజు ఉదయం 9 గంటలకు, ఎపిఓ రామన్న,ఇసి. ఖాదర్ బాషా, టెక్నికల్ అసిస్టెంట్లు రామ్మోహన్ రెడ్డి, అయ్యన్న, ఇజ్రాయిల్, రామ్ గోపాల్, చిన్న ఉసేని, కంబద హాలు, కంబల దీన్నే, మురవని, దొడ్డి మేకల, గంగులపాడు, నవ్లేకల్, బసలదొడ్డి, గవిగట్టు, బాపుల దొడ్డి, గ్రామాలలో రైతులను కలిసి, మొక్కలను తనిఖీ చేసి . 23.9.23 తేదీన ఉదయం 9 గంటలకు జరిగే శిక్షణ కార్యక్రమం గూర్చి చెప్పడం జరిగింది. మరియు కొత్తగా ఎవరైనా పై మొక్కలను నాటుకుంటాము అన్నవారు జాబు కార్డు కలిగి ఉండాలి, భార్యాభర్తలకు కలిపి 5 ఎకరాలు మించి ఉండరాదు. అలాంటి రైతులు ఉంటే మీ పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంకు అకౌంటు, ఒక ఫోటో తీసుకొని వచ్చి మీ పేర్లను నమోదు చేసుకోవచ్చు.



విభారె



# డోన్ జాతీయ రహదారి దిగ్బంధం

**ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**

**ఎంఎస్పీ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ**

విభారేన్యూస్ డోన్ ప్రతినిధి (సెప్టెంబర్21) :- మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూగురువారం డోన్ పట్టణానికి సమీపంలో ఉన్న ఉడుములపాడు దగ్గర వున్న జాతీయ రహదారి దిగ్బంధం చేయడం జరిగింది .జాతీయ రహదారి దిగ్బంధం కార్యక్రమంలో గుండాల ఈశ్వరయ్య మాదిగ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారు అంతేకాకుండా బిజెపి... మా ప్రభుత్వం వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేస్తామని నమ్మించి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న ఎస్సీ వర్గీకరణ కు బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించకుండా మాదిగలు నమ్మించి నయవంచన చేస్తుంది తెలంగాణ రాష్ట్ర స్థాయి బిజెపి కార్యవర్గ సమావేశంలో శ్రీరాముడు సాక్షిగా ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ తీర్మానం చేశారు. అనేకసార్లు బిజెపి పెద్దలు మాదిగ వేదికలు మీదకు వచ్చి ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించారు . అయినా ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం



లేదని తమ పార్టీ మూల సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ అంత్యోదయ స్ఫూర్తికి అనుకూలమని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు కానీ అది నిజము కాదని ఈ విషయంలో తేటతెల్లమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసి కేంద్రానికి పంపించాడుఆయనముఖ్యమంత్రిగాఉన్న కాలంలో ఎస్సీ వర్గీకరణకు ఉషమెహ్రా కమిషన్ ను వేయించారు ఆ కమిషన్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నివేదికను కూడా ఇవ్వడం జరిగింది ఈ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు కేంద్రంలో మాట్లాడి ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగింది ఆయన దురదృష్టవశాత్తు రెండవ దఫా ముఖ్యమంత్రి అయితేనే ఎస్సీ వర్గీకరణ చేస్తాడు అనుకునే లోపు దురదృష్టవశాత్తు ఆయన స్వర్గస్తులైనారు . తదనంతరం తన తండ్రి ఆశయాల కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టారు. ఆయన ఎంపీగా ఉన్న కాలంలో ఢిల్లీలో మహా జననేత మందకృష్ణ మాదిగ గారు అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం కు వినతి ఇవ్వడానికి వెళుతున్న సమయంలో అక్కడే ఉన్న జగన్మోహన్ రెడ్డి అన్నా ఎస్సీ వర్గీకరణ మా నాన్న కళ అని మాలెటర్ ప్యాడ్ మీద మరీ ఆయన సంతకం చేసి ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో కూడా ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేశారుఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ వర్గీకరణ విషయంలో మౌనంగా ఉన్నారు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసి పంపాలని కోరుతున్నాం ఈరోజు మీరు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారంటే మాదిగలు ఓట్లు వేశారన్న విషయం మర్చిపోయి మాదిగలను చిన్నచూపు చూస్తున్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాగే వ్యవహరిస్తే మాదిగల గుండెల్లో రగిలే మంటల సాక్షిగా 2024, ఎన్నికల్లో తిరుగుబాటు తప్పదని మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఎస పి జిల్లా కో కన్వీనర్ పులి కేశవయ్య మాదిగ, ఎన్ఎస్పి సీనియర్ నాయకులు కొసనపల్లి రామాంజనే యులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నరాయుడు మాదిగ, ఎం ఎస్ పి నాయకులు పులి పెద్దయ్య మాదిగ, గుండ్లకొండ రంగన్న మాదిగ ఉడుములపాడు వెంకటేశు మాదిగ లక్ష్మన్న మాదిగ ఉడుములపాడు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సునీల్ మాదిగ, వెంకట నాయనిపల్లె మాధవస్వామి మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ సీనియర్ కామ్రేడ్ బాలయ్య మృతి



కర్నూలు, సెప్టెంబర్ 21 విభారె న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగరనీ లోని వి కె ఆదినారాయణ రెడ్డి నగర్ సీనియర్ కామ్రేడ్ బాలయ్య 65 సంవత్సరాలు ఈరోజు తెల్లవారుజామున మూడు గంటలకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మృతి చెందడం జరిగింది బాలయ్య మృతి పార్టీకి తీరనిలోటని వి కె ఆదినారాయణ రెడ్డి నగర్ 19 94 సంవత్సరం ఏర్పడింది ఆనాటి నుండి నేటి వరకు కాలనీ అభివృద్ధి కోసం పార్టీ ఎదుగుదల కోసం ఎంతో కృషి చేశారని కమ్యూనిస్టు పార్టీకి ఒక నిబద్ధత కలిగినటువంటి కార్యకర్తను పోగొట్టుకోవడం చాలా బాధాకరమైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఉన్న పార్టీ కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో చిరుగా పాల్గొని బాలయ్య లాగా పని చేయాలని ఈ సందర్భంగా వారి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది నివాళి అర్పించిన వారిలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం సిపిఐ కర్నూల్ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్ నగర కార్యవర్గ సభ్యులు కుమార్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి మల్లేష్ మరియు వికే ఆదినారాయణ రెడ్డి నగర్ పార్టీ సభ్యులు మహేష్ పాపన్న భీముడు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## నవయుగ వైతాళికుడు మన గురజాడ





వివారే న్యూస్ డోన్ ప్రతినిధి:- సెప్టెంబర్ 21 గురువారం డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నవయుగవైతాళికుడు గురజాడ అప్పారావు గారి 162వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన రాసిన దేశభక్తి గేయం దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా అన్న గేయాన్ని విద్యార్థులతో పలికించారు. తెలుగు ఉపాధ్యాయులు దేవేంద్రప్ప మాట్లాడుతూ, 1962 సెప్టెంబర్ 21న విశాఖ జిల్లా యలమంచిలి లో జన్మించిన గురజాడ అప్పారావు అతిపేదరికంలో జీవితం గడిపారు. అప్పుడు వారి మాష్టారు సహకారంతో చదివి తన యొక్క ప్రతిభాపాటవాలతో, ఆనాటి సహచరుడు గిడుగు రామ్మూర్తి సహకారంతో అనేక రచనలు చేపట్టారు. వారి రాసిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ అనే గేయం ప్రసిద్ధి చెందింది. ఆనాటి ఆచారం కన్యాశుల్కం ద్వారా చిన్న వయసులోనే అమ్మాయిలను ముసలి వారికి ఇచ్చి పెళ్లి చేసేవారు. దానిని రూపుమాపేందుకు ఈ గేయం ఎంతో దోహదపడింది. అంతేగాక వారు సంఘసంస్కర్తగా సామాజిక కార్యక్రమాలు చేపట్టి , బాల్య వివాహాలను అరికట్టి, వితంతు వివాహాలను ప్రోత్సహించాడు.వారి తెగువ నేటికీ మరువలేనిది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, రవి శేఖర్, రాధ, లక్ష్మయ్య, అనంత శ్రీనివాసులు, అల్లిపిరా, రఘునాథ్, లక్ష్మీకాంతరెడ్డి, భూ కాంత్ రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు ,జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, రమేష్, భారతి,భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, మునిరాజు, ప్రసాదరావు, మహేష్, అల్లిపిర, తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ కక్ష సాధింపు కొరకే బాబు అక్రమ అరెస్ట్...

డోన్ పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను విజిట్ చేసిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు మరియు టిడిపి నాయకులు...

విబారే న్యూస్ డోన్ ప్రతినిధి:- (సెప్టెంబర్ 21) గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు గారు "స్కిల్ డెవలప్మెంట్"ను స్థాపించి శిక్షణ ద్వారా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది చంద్రబాబు నాయుడు గారే నని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి గారు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు గారు అవినీతికి పాల్పడింటే ఈ రోజుటి వరకు ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. కేవలం రాజకీయ కక్ష్య లో భాగమే ఈ అక్రమ అరెస్ట్ లు అని అన్నారు.అదేవిధంగా డోన్ పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ గారు, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర గారు, డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్ గారు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ గారు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య గారు,క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు గారు, సందర్శించి వైసిపి నాయకులకు సెల్ఫీ ద్వారా చాలెంజ్ విసిరారు.



## క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ డి.శ్రీనివాసులు వెంటనే తొలగించాలి, ప్రభుత్వ నిబంధనలు పాటించని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి ఏఐవైఎఫ్ డిమాండ్





కర్నూలు, సెప్టెంబర్ 21 విభారె న్యూస్ : డిప్యూటేషన్ రద్దు అయినప్పటికీ క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ పోస్టు పట్టుకొని వేలాడుతున్న క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ గా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ చెందిన డి శ్రీనివాస్ ను వెంటనే రిజిస్టర్ పదవి నుండి తొలగించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె శ్రీనివాసులు, యు. కారుమంచి డిమాండ్ చేశారు, గురువారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ ప్రారంభ సమయంలో పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా డిప్యూటేషన్ పై విసి , రిజిస్టర్, సిబ్బందిని నియమించిందని , అయితే రిజిస్టర్ గా బాధ్యతలు తీసుకున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ కు చెందిన ప్రొఫెసర్ డి శ్రీనివాస్ నియమించింది అయితే అతని పదవి కాలం పూర్తయిందని డిప్యూటేషన్ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినప్పటికీ అవినీతికి అలవాటు పడిన రిజిస్టర్ డి శ్రీనివాస్ ఆ పదవిని వదులుకోవడానికి ఇష్టం లేక దొడ్డి దారిలో మళ్లీ రిజిస్టర్ గా కొనసాగాలని ప్రభుత్వ నిబంధనలను బేకాతరు చేస్తూ రిజిస్టర్ పదవిలో కొనసాగుతూ పరిపాలన విషయంలో జోక్యం చేసుకుంటూ ఉన్నప్పటికీ ఆయన పైన చర్యలు తీసుకోవాల్సిన విసి అతను అవినీతికి వంతు పాడుతూ రిజిస్టర్ గా కొనసాగడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నాడని ఇది ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధమన్నారు క్లస్టర్ యూనివర్సిటీ ఒక మంచి లక్ష్యంతో పేద విద్యార్థులకి మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందని అయితే యూనివర్సిటీల్లో ఇలాంటి అవినీతిపరులు దొడ్డి దారిలో పదవులు పొందే ప్రొఫెసర్లను రిజిస్టర్లు గాని క్లస్టర్ యూనివర్సిటీ లక్ష్యాలు నీరుగార్చే ప్రమాదం ఉందని కావున రిజిస్టర్ ను వెంటనే ఆ పదవి నుండి తొలగించి అతని సొంత డిపార్ట్మెంట్ అయిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి పంపించి ఆయన స్థానంలో పేద విద్యార్థుల గురించి ఆలోచించే అన్ని అర్హతలు అనుభవం కలిగిన కొత్తవారిని రిజిస్టర్ గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా అన్ని విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని క్లస్టర్ యూనివర్సిటీ డిప్యూటేషన్ రిజిస్టర్ డి శ్రీనివాసులు అవినీతి అక్రమాలపై ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బిసన్న, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ,శాసన వ్యవహారముల కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి.





కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 విభారె న్యూస్.గురువారం విజయవాడలో న్యాయ,శాసన వ్యవహారముల, న్యాయ పాలన న్యాయ శాఖ, ప్రభుత్వ కార్యదర్శి గాదం సత్యప్రభాకర్ రావు ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గోనెగండ్ల మండల ప్రజలు కోర్ట్ కు వెళ్లాలి అంటే పత్తికొండకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కాబట్టి దాన్ని దృష్టి పెట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎమ్మిగనూరు కోర్ట్ కు మార్చాలని లా సెక్రెటరీ ని కోరారు.

# చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్..

**కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు...**




విబారే న్యూస్ డోన్ ప్రతినిధి:- సెప్టెంబర్ 21 గురువారం డోన్ పట్టణంలోబాబుగారికితోడుగా... ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అంటూ డోన్ పట్టణ టిడిపి నాయకులు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు గారి అధ్యక్షతన రిలే నిరాహారదీక్షలోపాల్గొన్నారు.నిరహారదీక్షలో కూర్చున్నాటిడిపి నాయకులకు, కార్యకర్తలకు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ గారు సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్నా



వారు: ఎబెజఅ నంద్యాల జిల్లా అధ్యక్షులు అజీజ్,మపట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, ఐటిడిపి పీరా, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధను, ఖాజా,చిన్న కాంత్,జయరాముడు, పట్టణ కమిటీ నాయకులు నాగేంద్ర ,ఎస్సీ సెల్ కమిటీ నాయకులు ప్రతాప్, శేఖర్ గౌడ్,సర్దార్ పాష, మాబు హుసేన్, కేబుల్ మురళీ,టి.ఎన్.ఎస్.ఫ్ సుధ, షాషా,బ్రహ్మయ్య , బిఎడ్ భాషా,ప్రసాద్ , మెకానిక్ భాష, ఎర్రిస్వామి ,మధు, రామాంజినేయులు , డాన్ శ్రీను,యశ్వంత్ ,మల్లిఖార్జున, మహబూబ్ భాష, ఖాజా, ఫోటో స్టూడియో శ్రీను,ఫిలిప్, ఖాదర్ భాషా.సంఘీభావం తెలిపిన వారు: మాజీ ఎంపిపి ఆర్.ఈ. రాఘవేంద్ర ,డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్,నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు,డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, గురుస్వామి మరియు డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు.

## 20 వ రోజు కొనసాగుతున్న ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు.

కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 విభారె న్యూస్.పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన పురుష, మహిళా అభ్యర్థులకు కర్నూలు ఏ పి ఎస్ పి 2 వ బెటాలియన్ లో 20 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి.ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్, కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపీఎస్,సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్, ప్రొద్దుటూరు ఎఎస్పీ ప్రేరణ కుమార్ ఐపియస్ పర్యవేక్షించారు.ఈ రోజు 1,086 మంది అభ్యర్థులు హాజరయ్యారు.







## కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి...

**రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ,ఏ.పీ.రైతుసంఘం సెప్టెంబర్ 26వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల తాసిల్దార్ ఆఫీసుల ముందు జరుగు ధర్నాలను జయప్రదం చేయండి...... సిపిఐ,ఏ.పి.రైతు సంఘం పిలుపు..**

కర్నూలు, సెప్టెంబర్ 21 విభారె న్యూస్ :కర్నూలు జిల్లాలో (2023 సంవత్సరం) తీవ్ర వర్షాభావ పరిస్థితులు కారణంగా, వర్షాలు కురవక, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన ప్రధాన పంటలు పత్తి,వేరుశనగ,కంది, ఉల్లి,టమోటా,మిర్చి,జొన్న, తదితర పంటలన్నీ వర్షాలు లేని కారణంగా పూర్తిగా ఎండిపోవడం జరిగిందని దీని కారణంగా రైతులు విత్తనాలు, ఎరువులు,సేద్యం చేయడానికి పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయారని చిల్లిగవ్వ చేతికి రాక తీవ్రంగా అప్పుల్లో కూరుకుపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని, అయినప్పటికీ, తీవ్ర కరువు పరిస్థితులు కళ్ళ ముందు కనపడుతున్నప్పటికీ,ప్రజలను రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వంలో ఏమాత్రం స్పందన లేకపోవడం దుర్మార్గమని, జిల్లా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు, మంత్రులు స్పృహ లేకుండా తిరుగుతున్నారని,తక్షణమే ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ గారు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన చేయాలని కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి పంటలు వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ముందుకు రావాలని, పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు పత్తి కి ఎకరాకు 50 వేల రూపాయలు, వేరుశనగ, కంది, జొన్న, కొర్ర,పంటలకు 30 వేల రూపాయలు, ఉల్లి, మిర్చి, పంటలకు లక్ష రూపాయలు పంటనష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను రద్దు చేయాలని, ఇక్కడ పనులు లేని కారణంగా సుదూర ప్రాంతాలకు వలసబోతున్న జిల్లా ప్రజలకు అన్ని గ్రామాల్లో వలసలు ఆపడానికి పనులు కల్పించాలని కోరుతూ సెప్టెంబర్ 26వ తేదీ నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల తాసిల్దార్ కార్యాలయాల ముందు సిపిఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు సమర్పించాలని, ఈ ధర్నాల్లో రైతులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏ.పీ.రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.జగన్నాథం గార్లు పిలుపునిచ్చారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**